మెదక్‌లో కాంగ్రెస్, బీజేపీలకు బిగ్ షాక్

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

నిజాంపేటలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

- బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- టికెట్లు అమ్ముకునే పార్టీ కాంగ్రెస్
- ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- పద్మక్కకు మద్దతు తెలుపుతున్న అన్ని పార్టీల నాయకులు
- బీఆర్ఎస్ లో చేరిన మెదక్ 21 వార్డు బీజేపీ కౌన్సిలర్
- బీఆర్ఎస్‌లో చేరిన ఫరీద్‌పూర్ కాంగ్రెస్ నాయకులు
- బీఆర్ఎస్ పార్టీలోకి 550 మంది కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక

మెదక్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి రోజు రోజుకు అన్ని పార్టీల నాయకుల మద్దతు పెరుగుతున్నది. మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డి గెలిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని 21వ వార్డు బీజేపీకి చెందిన కౌన్సిలర్ నిర్మల భూషణం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కౌన్సిలర్‌తోపాటు మరో 60 మంది బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో మహిళలు, రైతులు, పింఛన్‌దారులు, దివ్యాంగులు, ఇలా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా ఉన్నదన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ప్రవేశపెట్టని మ్యానిఫెస్టోను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని హామీ నిచ్చారు. కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద హవేళీఘనపూర్ మండలంలోని ఫరీద్‌పూర్‌కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 80 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో హవేళీఘనపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సౌందర్య వినోద్, ఉప సర్పంచ్ వెంకటి, ఎంపీటీసీ సభ్యులు రాజయ్య, పిఎస్‌హెచ్ చైర్మన్ బ్రహ్మం, నాయకులు సిద్దు, బాబు, బ్రహ్మం, బాలయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, అక్టోబర్16: బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. నిజాంపేట వంజరి సంఘంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలపై నిర్వహించిన సమావేశానికి ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, శశిధర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. 550 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ టికెట్లు అమ్ముకునే పార్టీగా పేరు పొందిందన్నారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట మండల వ్యాప్తంగా 550 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు అనూష, చంద్రవర్ధిని, ప్రీతి, అరుణ్‌కుమార్, గేమ్‌సింగ్, నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు లహరి, బాపురెడ్డి, సురేశ్, భాగ్యలక్ష్మి, నిజాంపేట, కల్వకుంట పీఎస్ చైర్మన్లు బాపురెడ్డి, అందె కొండల్‌రెడ్డి, రామాయంపేట ఏఎంసీ డైరెక్టర్లు రవి, వెంకటేశం, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, మాజీ ఎంపీపీ సంపత్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా కొనింటి మాణిక్‌రావుకు పార్టీ బీఫామ్ అందజేస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో ఎంపీ బీబీపాటిల్

బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

బతుకమ్మ వేడుకల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత

కంది, అక్టోబర్ 16: కంది మండలం ఎద్దుమైలారంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ తెలంగాణ ఉద్యోగుల సమాక్య ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఓడీఎఫ్ తెలంగాణ సమాక్య కన్వీనర్ పి.యాదగిరి, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వీరేశం, కోశాధికారి భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంనాయక్, వైస్ ప్రెసిడెంట్ పద్మావతి, బీఆర్ఎస్ నాయకులు భరత్‌రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిని రూపంలో వనదుర్గా మాత

బహ్మచారిని రూపంలో ఉత్సవ విగ్రహం మూలవిరాట్

పాపన్నపేట, అక్టోబర్ 16: ఏడుపాయల వనదుర్గా భవానీ మాత సోమవారం రెండో రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విదియను పురస్కరించుకుని బ్రహ్మచారిని(గాయత్రీదేవి)గా గులాబీ రంగులో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ఉదయాన్నే మూల విరాట్ వనదుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. మూల విరాట్ వనదుర్గా మాతతో పాటు ఏడుపాయల్లోని గోకుల్‌షెడ్డులోని ఉత్సవ విగ్రహానికి గులాబీ రంగు అలంకరణలో బ్రహ్మచారిని (గాయత్రీదేవిగా) అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు అమ్మవారి పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. అనంతరం నిత్యాన్నదానం చేశారు.

నేడు చంద్రగంటగా..

ఏడుపాయల వనదుర్గా భవానీ మాత మూడో రోజు మంగళవారం తదియను పురస్కరించుకుని చంద్రగంట అన్న పూర్ణ దేవీగా నీలం రంగులో దర్శనమివ్వనున్నట్లు ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్, ఆలయ ఈవో మోహన్‌రెడ్డి వెల్లడించారు. ఏడుపాయల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సంగారెడ్డిలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

బీ ఫాం అందుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం

బీఆర్ఎస్‌లోకి మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు

కంది, అక్టోబర్ 16: సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌కు సీఎం కేసీఆర్ సోమవారం హైదరాబాద్‌లో బీ ఫాం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. చింతా ప్రభాకర్‌కు గణేశ్ గడ్డ వద్ద ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతా ప్రభాకర్ గణేశ్ గడ్డ వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలుపు ఖాయమన్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ సేవకుడిగా పని చేస్తానని హామీనిచ్చారు. కంది జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి ఆయనతో ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు

మామిడిపల్లి గ్రామానికి చెందిన సుమారు 200మంది కాంగ్రెస్ నాయకులు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మామిడిపల్లి గేట్ నుంచి గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరించి, తనను ఆశీర్వదించాలని చింతా ప్రభాకర్ కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అర్జున్‌నాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- కాంగ్రెస్ ఎంపీటీసీ కిషన్ రాథోడ్ బీఆర్ఎస్‌లో చేరిక
- ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు సమక్షంలో నాయకుల చేరికలు

జహీరాబాద్,అక్టోబర్ 16: జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరారు. సోమవారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్‌రావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు చేరారు. జహీరాబాద్ మండలంలోని అర్జున్‌నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమీక్షంలో గులాబీ పార్టీలో చేరారు. మొగుడంపల్లి మండలంలోని గౌసాబాద్ ఎంపీటీసీ కిషన్ రాథోడ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాత్రి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎంపీటీసీగా గెలుపొందిన కిషన్ రాథోడ్‌కు కాంగ్రెస్ నాయకుల మాయమాటలు విని ఆ పార్టీలోకి చేరినట్లు ప్రకటించారు. వెంటనే బీఆర్ఎస్ నాయకుడు కిషన్ రాథోడ్‌తో మాట్లాడి బీఆర్ఎస్‌లో చేర్పించారు. జహీరాబాద్‌లో గులాబీ పార్టీ గెలుపు కోసం ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్ ఆధ్వర్యంలో వ్యూహాలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలోని బూత్ కమిటీలను పర్యవేక్షించేందుకు కొత్తగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలుపించేందుకు వారు ప్రయత్నాలు చేస్తున్నారు.

గౌసాబాద్ ఎంపీటీసీ కిషన్ రాథోడ్‌ను పార్టీలోకి ఆహ్వానించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తమ్

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

హెడ్ ఆఫీస్ : వరంగల్ | రీజనల్ ఆఫీస్ : సిద్దిపేట

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల **30-10-2023**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైననాటి సదరు సెక్యూరిటీలు **30-10-2023**న **మ॥ 03.00** గం.కు లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

బంగారం రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు
73194451834	శ్రీ గొడుగు రాజు, తండ్రి: నర్సిములు, ఇం.నెం. 1-51, వర్దరాజ్‌పూర్ గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా-502 281.	15.00 గ్రాములు	ఎర్రవెల్లి-8211
73194409825	శ్రీ ఎట్టమైన నరేష్, తండ్రి: నర్సయ్య, ఇం.నెం. 1-91, ఎర్రవెల్లి గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా-502 279.	11.50 గ్రాములు	ఎర్రవెల్లి-8211
73193297859	శ్రీ పెర్కపల్లి చిన్న రోశయ్య, తండ్రి: బాలయ్య, ఇం.నెం. 3-12/0, చౌడారం గ్రామం, చిన్నకోడూరు మండలం, సిద్దిపేట జిల్లా-502 310.	19.26 గ్రాములు	చిన్నకోడూర్-8188
73192716690	శ్రీమతి గొలిపల్లి కృష్ణవేణి, భర్త: లేట్ మాణిక్య రెడ్డి, బిజిలీపూర్ గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 313.	15.9 గ్రాములు	గోమారం-8195

తేది: 16-10-2023, ప్రదేశం: సిద్దిపేట | సం/- రీజినల్ మేనేజర్, APGVB, సిద్దిపేట రీజియన్.